**రిపోర్టర్లు కావలెను**

ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు

**9908862557**

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

## ప్రకాశం



జిల్లా వార్తలు






# చదువు కొనే.. కాలం




* మధ్యతరగతి కుటుంబాల్లో జూన్ గుబులు * భారమౌవుతున్న కార్పొరేట్ చదువులు * కార్పొరేట్ మాయలో తల్లిదండ్రులు గొప్పలకు పోయి దిగజారుతున్న ఆర్థిక స్థితి * పాఠశాలలోనే కొనాలంటూ నిబంధన * మధ్యతరగతి కుటుంబాల్లో గుబులు * మరో పక్క స్కూళ్లలో ఫీజుల మోత * పెరిగిన బ్యాగులు, పుస్తకాల ధరలు * తల్లిదండ్రులపై వేలల్లో అదనపు భారం * ప్రతి ఏడాది అధికమవుతున్న ఖర్చులు




**బ్యూరో ఒంగోలు, జూన్ 1 (జాతీయ వార్త):** తల్లిదండ్రుల ఆశ, ఆశయాలే.. కార్పొరేట్ విద్యాసంస్థలకు పెట్టుబడి... పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు పడే తపన.. వారికి కాసులు కురిపిస్తోంది. తల్లిదండ్రుల బలహీనతలపై కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలలు ప్రతి ఏటా వ్యాపారం చేస్తున్నాయి. కార్పొరేట్ ముసుగులో కోట్లు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయి. నియంత్రించాల్సిన విద్యాశాఖ చోద్యం చూస్తోంది. వేసవి సెలవుల అనంతరం జూన్ రెండో వారంలో పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అదే సమయంలో మధ్యతరగతి తల్లిదండ్రులు ఖర్చులకు భయపడాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, షూ, టీ షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. గతంలో విద్యార్థులకు కావలసినపుస్తకాలు తమకిష్టమొచ్చిన చోట కొనుక్కునేవారు. అయితే ఇప్పుడు పాఠశాలల పంథా మారింది. పెన్సిల్ దగ్గర నుంచి పుస్తకాల వరకు,బెల్టు, టై, షూస్, యూనిఫాం అన్నీ ఆయా స్కూళ్లలోనే కొనాలి. దీంతో ఒక్కో విద్యార్థికి సుమారు రూ.10వేలకు పైనే ఖర్చు కళ్ల ముందు కనిపిస్తోంది. ఇక ఏటా పెరుగుతున్న ఫీజులతో అదనంగా మరోరూ.20వేలు కట్టాల్సి వస్తోంది. ఒకవైపు ఆర్థికభారం. మరోవైపు పిల్లలభవిష్యత్ కోసం మౌనంగానే ముందడుగు వేస్తున్నారు. విద్యాసంవత్సరం ఆరంభంలో జూన్ మాసంలో లక్షలాది రూపాయలకుపైనే ఖర్చు చేయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.

ప్రభుత్వనిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకేవి ద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచిఅడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారంచేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమదగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు హుకుం జారీ చేస్తున్నాయి. దీంతో తప్పక అడిగిన డబ్బులు చెల్లించి షాపుల్లో మాదిరిగా ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని కొనుగోలు చేస్తున్నారు. మౌలిక వసతుల లేమి విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతిగదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలుచేస్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటోతరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.580 నుంచి 900 వరకు ఉన్నాయి. వీటికితోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సిఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్తఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది.అయితే ప్రయివేటు పాఠశాలలు ఇష్టానుసారంగాపుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కేజి, యుకెజి తరగతులకే రూ.3వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5వేల నుంచి రూ.12వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంతజరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తిచూడడం లేదు. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. నోరెళ్లబెడుతున్న తల్లితండ్రులు సామాన్య కుటుంబాల వారు జూన్ వస్తుందంటేనే భయపడిపోతున్నారు. అమ్మో.. అంటూ నోరెళ్లబెడుతున్నారు. నెలరోజుల వేసవి సెలవుల్లోఆటపాటలతో ఆనందంగా గడిపిన విద్యార్థులుపుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతుండగా, వారితల్లిదండ్రులు మాత్రం ఆర్థిక ఇబ్బందులనుఅధిగమించేది ఎలా అని ఆలోచన చేస్తున్నారు. అడ్మిషన్ నుంచి పిల్లలు తరగతి గదిలో అడుగుపెట్టేంత వరకు వారికి లెక్కల పరీక్షే. ఖర్చులమోతే. జూన్ నెల అనగానే పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఖర్చుల దడ పుడుతోంది. ఏటికేడు పెరుగుతున్న స్కూలు, కాలేజీ ఫీజులు, అందుకయ్యే ఇతర వ్యయం తలచుకుంటేనే గుండెగుభేల్ మంటోంది. జూన్ నెలలో విద్యా సంస్థల పున:ప్రారంభంతో ఖర్చు తడిసి మోపెడవుతోంది. దీంతో నెలవారీ జీతాలపైనే ఆధారపడి కుటుంబాలు నెట్టుకొచ్చే మధ్యతరగతి వారు లెక్కలతో మల్లగుల్లాల ుపడుతున్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫీజులు, పుస్తకాలు, బస్సు చార్జీలు, యూనిఫాంలు, యాప్ల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా వసూళ్లకు దిగడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గంజాయి అమ్మినా, తాగినా కఠిన చర్యలు

**❋ సమాచారం ఇచ్చిన వారిపేర్లు గోప్యం**
**❋ సీఐ అన్వర్ భాష ❋ పోతురాజుమిట్ట, బండపాలెంలో షాపులు, హెూటళ్లలో తనిఖీ**

**కందుకూరు, జూన్ 1 (జాతీయ వార్త):** గంజాయి తాగిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని కందుకూరు సిఐ అన్వర్ భాష హెచ్చరించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కందుకూరు డీఎస్పీ సూచనలతో కందుకూరు పట్టణంలోని పోతురాజు మిట్ట, బండపాలెం, ప్రాంతాల్లో పలు షాపులు, హెూటళ్లను తనిఖీ చేశారు. పట్టణ, రూరల్ పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అన్వర్ భాష మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి అమ్ముతున్న, రవాణా చేస్తున్న, వాడుతున్న పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. వారి పేర్లు గోప్యంగా ఉంచడంతో పాటు బహుమతులు అందజేస్తామన్నారు. కందుకూరు పట్టణాన్ని గంజాయి రహిత పట్టణముగా తీర్చి దిద్దడానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







## దన్నాసి శోభన్ బాబుకి నివాళి



**ఉలవపాడు, జూన్1 (జాతీయ వార్త):** బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉలవపాడు మండల శాఖ నాయకుడు దన్నాసి శోభన్ బాబు సంస్మరణ సభను స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించారు. పలువురు శోభన్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉలవపాడు బీటీఏ జనరల్ సెక్రెటరీ దన్నాసి మురళీమోహన్, మండల అధ్యక్షులు పున్నెపల్లి శ్రీను అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉలవపాడు మండల విద్యాశాఖ అధికారి పీవీ రమణయ్య, కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య మండలంలోని జడ్పీహెచ్ఎస్ పెదపట్టపాలెం ప్రధానోపాధ్యాయులు ఎస్ కే సలీ బాషా, జడ్పీహెచ్ఎస్ భీమవరం ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు, తహశీల్దార్ విజయభాస్కర్, బ్యాంక్ ఆఫ్ బరోడా కందుకూరు బ్రాంచ్ మేనేజర్ మధు, ఒంగోలు ట్రెజరీ ఆఫీసర్ కొండలరావు, బిటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లగుంట మోహన్‌రావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎస్కే అబ్దుల్లా రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడికొండ భాస్కరరావు దార్ల కోటేశ్వరరావు పాల్గొని శోభన్ బాబు సేవలను కొనియాడారు. శోభన్ బాబు, ఉత్తమ ఉపాధ్యాయుడిగా సేవలు అందించారన్నారు. జడ్పీహెచ్ఎస్ భీమవరం హెచ్ఎంగా పనిచేసిన కాలంలో పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో శ్రమించారని ఆ సందర్భంగా పాఠశాలకు విద్యార్థులు వచ్చేందుకు గాను ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడంలో కృషి చేశారన్నారు. బహుజన్ టీచర్స్ అసోసియేషన్ తరపున శోభన్ బాబు కుటుంబానికి ఒక లక్ష 14 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నమ్మ, గెరా కోటేశ్వరి రాధమ్మ, రాధ, ఇందిర మహిళా ఉపాధ్యాయులతో పాటు బి టి ఏ ఉపాధ్యాయులు. వి కోటేశ్వరరావు, కొండలరావు, సుదర్శ ప్రభాకర్ రావు, భాస్కర్, ఆదాము, వీరనారాయణ, డి కోటేశ్వరరావు, రాజా, బికే, ఓగిపోయిన శ్రీను, ఇతర ఉపాధ్యాయ సంఘం నాయకులు, శోభన్ బాబు కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



**ఉలవపాడు, జూన్1 (జాతీయ వార్త):** కరేడు గ్రామానికి నిరంతరం సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలని ఉద్దేశంతో 23 మంది పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేస్తున్నామని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి అన్నారు. కుమారుడు సాయి తేజ రెడ్డి అమెరికాలో ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లి అక్కడే ఉద్యోగం సంపాదించుకొని 4 సంవత్సరాల తర్వాత గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా వారందరూ సాయి తేజేశ్వర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొంతమంది గ్రామస్తులు పాల్గొన్నారు..

## సృజనాత్మకత వెలిసి తీసేందుకే వేసవి శిక్షణ శిబిరం



**ఉలవపాడు, జూన్1 (జాతీయ వార్త):** ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా విద్యార్థులతో ముందుగా నీతి కథలు చదివించారు. అనంతరం పిల్లలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే క్రమంలో వారికి కుందుడు గుమ్మ అనే ఆటను ఆడించారు. శాఖ గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ సృజనాత్మకత వెలిసి తీసేందుకే వేసవి శిక్షణ శిబిరం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు ఉలవపాడు గ్రామ నివాసి కసుకుర్తి తేజేశ్వర్ స్నాక్స్ శీతల పానీయాలు అందించారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో కందుకూరు బీఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులకు ర్యాంకులు

**కందుకూరు, జూన్ 1 (జాతీయ వార్త):** సోమవారం వెలువడిన జేఈఈ అడ్వాన్స్ (2026) ఫలితాలలో స్థానిక బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటీ మెడికల్ అకాడమీ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో సరికొత్త రికార్డు సృష్టించారు. సోమవారం విడుదలైన ఈ ఫలితాలలో కాలేజీ విద్యార్థులు జాతీయ స్థాయిలో భారీ ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు విద్యాసంస్థల డైరెక్టర్ బి.నరేంద్రబాబు ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. శివ సాత్విక (119), కార్తీక్ నాయుడు (264), మోహన్ కుమార్ (513), హర్షిత్ చౌదరి





(2455), ధాన్యా కిరణ్(2913), అమృత కీర్తన (3625), తరుణ్ కుమార్ (4202), లోకేష్ (5172), శాంసన్ రాజ్(5207), వెరోనికా (5843) లు అత్యుత్తమంగా జాతీయస్థాయిలో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. కందుకూరు విద్యా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఈ స్థాయిలో జాతీయ ర్యాంకులు రావడం ఇదే తొలిసారి అని డైరెక్టర్ బి.నరేంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు విద్యార్థిని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ అకాడమీ అందించిన నాణ్యమైన శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం, విద్యార్థుల కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ జి.బాల భాస్కరరావు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'సాయిబాబా జూనియర్ కళాశాల' ప్రభంజనం

**❋ మొదటి సంవత్సరంలోనే సరికొత్త రికార్డులు**
**❋ జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో హారికకు 2078వ ర్యాంకు**

**కందుకూరు, జూన్ 1 (జాతీయ వార్త):** కందుకూరులోని సాయిబాబా జూనియర్ కళాశాల విద్యారంగంలో సరికొత్త రికార్డును సృష్టించింది. కళాశాల స్థాపించిన ప్రథమ సంవత్సరంలోనే జాతీయ స్థాయి అత్యున్నత సాంకేతిక విద్యాసంస్థల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, తమ విద్యా ప్రమాణాలను చాటుకుంది. కళాశాలకు చెందిన విద్యార్థిని కొట్టే హారిక సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఆలిండియా 2078వ ర్యాంకు సాధించి విద్యాసంస్థ





కీర్తిపతాకాన్ని జాతీయ స్థాయిలో ఎగురవేసింది. పేదరికాన్ని జయించి.. ప్రతిభను చాటి.. ఎటువంటి ఆర్థిక నేపథ్యం లేకపోయినా, కేవలం పట్టుదలే ఆయుధంగా హారిక సాధించిన ఈ విజయం ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచింది. జాతీయ స్థాయిలో అత్యంత కఠినమైన పరీక్షగా భావించే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అద్భుతమైన ర్యాంకును సొంతం చేసుకోవడం పట్ల సాయిబాబా విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు తోటి విద్యార్థులు హారికకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులను, హారికను స్థానికులు, విద్యాభిమానులు ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి విజయానికి కారణం కళాశాలలో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య, నిపుణులైన అధ్యాపక బృందం పర్యవేక్షణ, అత్యాధునిక వసతులు, మరియు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వినూత్న బోధనా పద్ధతులే సాయిబాబా జూనియర్ కళాశాల ఈ ఘన విజయం సాధించడానికి మూలస్తంభాలుగా నిలిచాయి. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఐఐటీ (××) ర్యాంకులు సాధించి, కందుకూరు ప్రాంత విద్యా నైపుణ్యానికి సరికొత్త చిరునామాగా మారిన సాయిబాబా కళాశాల చైర్మన్ గొర్రెపాటి రామారావు తోపాటు కళాశాల అధ్యాపకులకు కందుకూరు పట్టణం తోపాటు పలు జిల్లాలు పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు, అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

## పేదల ఇంట్లో చిరునవ్వే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**వలేటివారిపాలెం, జూన్1(జాతీయ వార్త):** కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అంక భూపాలపురం గ్రామంలో యూనిట్ ఇంచార్జ్ పెగడ శ్రీనివాసులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఇంట్లో చిరునవ్వు చూడాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పెగడమోహన్ కుమార్, సిరిగిరి కొండారెడ్డి, పెగడ పెద్ద మాల్యాద్రి, కల్లూరి చిన్న బ్రహ్మారెడ్డి, సచివాలయ సిబ్బంది భాష పాల్గొన్నారు.

## ఓగూరులో పింఛన్ల పంపిణీ

**కందుకూరు, జూన్1 (జాతీయ వార్త):** ఓగూరు గ్రామంలో మంజూరైన పింఛనుదారులకు జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పింఛన్లు నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పచ్చవ తిరుపతి స్వామి, బుర్ర సింగయ్య, సచివాలయం సిబ్బంది గిరీష్ పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546